జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

మంగళవారం 11-11-2025 పేజీలు : 10



జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

**కావలెను**

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076


## చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

-శాఖల అధికారులు సమన్వయంతో పని చేయండి-శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-చిన్ననీటి పారుదల వవరులపై సమీక్ష సమావేశం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 10 (ప్రజాజ్యోతి):**
చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో

2 లో..

## మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

- ఆసుపత్రిని సందర్శించిన ఎంఈఓ హేమలత
- అడ్డుకున్న విద్యార్థి సంఘాల నాయకులు




**జమ్మికుంట, నవంబర్10( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట ప్రభుత్వ బాలికల ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన ఉపాధ్యాయులు వెంటనే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ప్రస్తుతం పిల్లలందరూ క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి మంతెన హేమలత హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు.

5 లో..

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ - 10:**
2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గోన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని...

మిగతా 10లో...

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**తంగళ్ళపల్లి నవంబర్ 10: (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీలో జరగబోయిన బాల్యవివాహాన్నిఐసిడిఎస్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అడ్డుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఇనుకొండ లక్ష్మణ్, రాజేశ్వరి దంపతుల కుమారుడితో, వేములవాడ మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ, చీర్లవంచ గ్రామానికి చెందిన మేకల రమేష్, సమ్మవ్వల కుమార్తె వివాహం సోమవారం జరగాల్సి ఉంది. ఇంతలో ఒక గుర్తుతెలియని వ్యక్తి పెళ్లికూతురు మైనర్ అని చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కి ఫిర్యాదు చేయడంతో, అధికారులు వెంటనే స్పందించారు. వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్‌కి వెళ్లి వివాహాన్ని ఆపి హాల్‌కు తాళం వేసి కార్యక్రమాన్ని నిలిపివేశారు. తరువాత ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, సౌజన్య, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ ప్రవంతి కలిసి వరుడు కుటుంబ సభ్యులకు బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మండలంలోని ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని అధికారులు తెలిపారు.

# నెట్బాల్ క్రీడలపై విద్యార్థుల ఆసక్తి

**చొప్పదండి, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి):** నెట్ బాల్ క్రీడ ఈ మధ్యకాలంలో చాలా ప్రాచుర్యం పొందిందని, ఈ క్రీడల్లో చాలామంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందని జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి.వేణుగోపాల్ అన్నారు. చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ లో కరీంనగర్ జోన్ ఎస్ జి ఎఫ్ నెట్ బాల్(అండర్ 17 ఇయర్స్) ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు నెట్ బాల్ క్రీడలో ముగ్గురు జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్నారని తెలిపారు. నెట్ బాల్ క్రీడను ప్రోత్సహించేతందుకు ఎప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ ఎంపిక పోటీలో జగిత్యాల, కరీంనగర్, పెద్దపెల్లి జిల్లాల నుండి 125 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈనెల 21వ తేదీ నుండి నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్, మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కే. కృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం. చంద్రశేఖర్, బి.సౌజన్య, పి. విజయ, నర్మద,ఆశాలు ,తిరుపతి, ఆకాష్, అంజన్, నరేష్ పాల్గొన్నారు.



# ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

**కరీంనగర్ బ్యూరో,నవంబర్ 10 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీవాకడే(స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవిన్యూ )డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సౌకర్యాలు సరిగా ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిలో అన్ని వసతులు సౌకర్యాలు ఎల్లప్పుడు ఉండేలా చూసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు తాగునీరు ప్యాడి తేమ చూసే మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిస్తే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజనీకాంత్ వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి డిఆర్డిఓ శ్రీధర్ సహకార అధికారి రామానుజ చార్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాచర్ల గొల్లపల్లి విద్యార్థిని వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 10( ప్రజా జ్యోతి):** టి సార్ట్ నెట్ వర్క్ మరియు తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లి జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లాగల త్రిపుర రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు గొల్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ తెలిపారు .సోమవారం రోజు గీతా నగర్ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో గొల్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని 9వ తరగతి చదువుతున్న లాగల త్రిపుర ఎంపికైనట్లు తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్ ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాఠశాలల సముదాయ ఉపాధ్యాయురాలు భాగ్యరేఖ ప్రశంసా పత్ర నందించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రథమ బహుమతి సాధించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు .మండల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన త్రిపుర లను గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు మురళీధరు ఉపాధ్యాయ బృందం అభినందించింది.




# చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

**-శాఖల అధికారులు సమన్వయంతో పని చేయండి-శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-చిన్ననీటి పారుదల వవరులపై సమీక్ష సమావేశం**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 10 (ప్రజాజ్యోతి):** చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తి చేయండి


**- ప్రజావాణిలో ఫిర్యాదు**



**ముస్తాబాద్ 10(ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గత ప్రభుత్వంలో 48 డబుల్ బెడ్ రూమ్ నిర్మించడం జరిగినది అని ఆ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి సోమవారం నాడు జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు తెలుపుతూ సిరిసిల్ల కలెక్టర్ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గూడెం గ్రామానికి వచ్చి ప్రారంభం చేయడం జరిగినది తెలిపారు, ఆ డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తికాలేదు కాలేదని తెలిపారు, జిల్లా కలెక్టర్ ను కలిసి డబుల్ బెడ్ రూమ్ లోకి సంబంధించిన పెండింగ్ పనులను గురించి చర్చించడం జరిగినది అని తెలిపారు వారు స్పందిస్తూ వెంటనే సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులను పిలిపించుకొని అవి సందర్భించి పనులు పూర్తి చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకు, సాహితీ లోకానికి తీరని లోటు

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**



**ఎన్టీపీసీ, ,(ప్రజా జ్యోతి), నవంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకు, సాహితీ లోకానికి తీరని లోటని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. అందెశ్రీ అకాల మరణ వార్త విని ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను, మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు మొదలైన గేయాలను రాసిన అందెశ్రీ రాసి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సమతా సైనిక దళ్ పక్షాన సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ వాలీబాల్ పోటీలు



**సుల్తానాబాద్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే క్రీడా పోటీల్లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి,జగిత్యాల,సిరిసిల్ల జిల్లాల వాలీబాల్ పోటీలు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఎస్ జి ఎఫ్ అండర్ 14, బాల బాలికల వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు,పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్, ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంధించుకోవాలన్నా లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తుందని, ప్రభుత్వం ఉద్యోగాలలో 2 పర్సెంట్ కోటా ఇస్తుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహదారుఢ్యానికి దోహదపడుతాయని అన్నారు. ఇటీవల ప్రపంచస్థాయి అర్చరి పోటీలలో పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలానికి చెందిన చికిత గోల్డ్ మెడల్ సాధించడం మనకు గర్వకారణం అని, ఇటీవల జరిగిన ప్రపంచ మహిళల క్రికెట్ పోటీలలో వరల్డ్ కప్ సాధించారని,వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా మీకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని రాణించాలని అన్నారు. అనంతరం గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గిన్నె లక్ష్మణ్,పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్, కరీంనగర్ జిల్లా పేట అధ్యక్షులు బాబు శ్రీనివాస్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్, కృష్ణారెడ్డి,మండలకార్యదర్శిప్రణయ్,వివిధమండలాలనుంచివచ్చినవ్యాయామఉపాధ్యాయులుఆసియా,సౌజన్య,రూప,ఖాజాబీ,స్రవంతి,జమున,వెంకటేష్,కుమార్,సోమశేఖర్,సత్యం,శ్రీనివాస్,కొమరయ్య,శ్రీకాంత్,విద్యార్థినివిద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్



**గంగాధర నవంబర్ 10(ప్రజాజ్యోతి):** గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రౌడీ షీటర్ లతో మరియు సస్పెక్ట్ లతో సోమవారం చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ముఖాముఖి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఏ. ప్రదీప్ కుమార్ రౌడీ షీటర్ల మరియు సస్పెక్టుల ఇటీవల కార్యకలాపాలను సమీక్షించరు.భవిష్యత్తులో ఎటువంటి నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనరాదని, పాల్గొంటే కఠినంగా చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. చట్టపరమైన మార్గంలో జీవించి, సమాజంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. రౌడీ లపై పోలీస్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. క్రైమ్ కార్యకలాపాలలో పాల్గొంటే, చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. సమాజంలో మంచి పౌరులుగా మారి, కుటుంబ సభ్యుల మరియు గ్రామ అభివృద్ధికిదోహదపడాలనిఆయనసూచించారు.ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ప్రజావాణికి 86 దరఖాస్తులు**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధినవంబర్ - 10 (ప్రజా జ్యోతి):** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీపృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 30 , డీఆర్డీఓ కు 14 , హౌసింగ్ కు 13, డీపీఓ కు 8 , ఎస్డీసీ, డీఎంహెచ్ఓ, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, సెస్, డీఏఓకు రెండు చొప్పున, డీసీఎస్ఓ, డీఈఓ, ఏడీ సర్వే, ఎక్సైజ్, జిల్లా రిజిస్ట్రార్, డీవీహెచ్ఓ, గిరిజన సంక్షేమ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి పట్ల పోలాడి దిగ్భ్రాంతి



**మానకొండూర్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ప్రముఖ కవి డాక్టర్ అందె శ్రీ మృతి పట్ల రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే తెలంగాణ సృష్టి కర్త అందె శ్రీ మృతి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటని యావత్ తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర దిగ్భ్రాంతికి కి గురి చేసిందని అన్నారు.ప్రముఖ కవి డాక్టర్ అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయ హే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయి గా ఉంటుందని నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రజా సంఘాల తరపున, నా తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పోలాడి రామారావు ప్రకటించారు. హైదరబాద్ ట్యాంక్ బండ్ పై అందెశ్రీ జ్ఞాపకార్థం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ లో స్మృతి వనం నిర్మించి నిలువెత్తు విగ్రహాన్ని నెలకొల్పి గౌరవించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు.

# నాటు సార తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ద్విచక్ర వాహనం సీజ్**



**ముస్తాబాద్: నవంబర్ 10 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో దాడులు నిర్వహించి కొంత మంది వ్యక్తులు గుడుంబా తరలిస్తున్నార సమాచారం మేరకు రూట్ వాచ్ నిర్వహించి ఒక ద్విచక్ర వాహనాన్ని పట్టుకోవడం జరిగింది దాన్లో తరలిస్తున్న ఐదు లీటర్ల నాటు సారాయి మరియు ద్విచక్ర వాహనం ను సీజ్ చేసి నాటు సారా తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు, ఈ దాడులలో సిబ్బంది రాజు రాజేందర్ మల్లేష్ కిషోర్ లలిత భవాని వర్మ పాల్గొన్నారు.

# పారిశుద్ధ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలి

## రామగుండం కమిషనర్ అరుణ శ్రీ



**గోదావరిఖని , నవంబర్ 10(ప్రజా జ్యోతి):** నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడేందుకు సిబ్బంది మరింత సమర్థవంతంగా సేవలందించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశించారు.సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో దృష్టికి వచ్చిన సమస్యలు సాధ్యమైనంత వరకు అదే రోజు పరిష్కరించాలని ఆదేశించారు.నగరంలో సేకరించిన తడి చెత్తను రీ సైకిలింగ్ కోసం కంపోస్ట్ యార్డ్ కు తరలించాలన్నారు.ప్రతి స్వచ్ఛ ఆటో కనీసం రెండు సార్లు పూర్తి సామర్థ్యంతో డంపింగ్ యార్డ్ కు తప్పనిసరిగా వెళ్ళేలా చూడాలన్నారు.ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థ,వసతి గృహాలలో నగర పాలక సంస్థ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు.ప్రైవేట్ విద్యా సంస్థల్లో పారిశుద్ధ్య తనిఖీలు చేపట్టడంతో పాటు నగర పాలక సంస్థ ద్వారా సానిటరీ సర్టిఫికేట్ పొందేలా అవగాహన కల్పించాలన్నారు.నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా,అపరిశుభ్ర వాతావరణంలో అనారోగ్యకరంగా పదార్థాలు తయారు చేసి విక్రయించినా,చెత్త బయట పడవేసినా బాధ్యులకు జరిమానా విధించాలన్నారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,సానిటరీ జవాన్లు,మెప్మా టి ఎం సి మౌనిక,సి ఓ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట రాజన్న భక్తులపై అధికారుల నిర్లక్ష్యం

## - భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి-బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్



**వేములవాడ, నవంబర్ 10, (ప్రజాజ్యోతి):** రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట భక్తులపై ఆలయ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మండిపడ్డారు. సోమవారం స్థానిక పద్మశాలి సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో అశ్రద్ధ వహిస్తున్నారని విమర్శించారు. దర్శనం, మొక్కుల కొరకు భక్తులు ముందుగానే ఆలయానికి వస్తున్నప్పటికీ అధికారులు టికెట్లు సరిపోవడం లేదని, స్థలం అందుబాటులో లేదని చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల తీరుతో రాజన్న భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని తెలిపారు.ఇటీవల పత్రికల్లో, న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని, దీంతో భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు. ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, కానీ వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి తాము అడ్డంకి కాదని, కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగజేయవద్దని కోరారు. దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్, వివేక్ రెడ్డి, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్, అన్నం నరసయ్య, డాక్టర్ వెంకన్న, సగ్గు రాహుల్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, బిల్లా కృష్ణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీవన్ జిఎం ఆఫీస్ ముందు కుందనపల్లి గ్రామస్థులు ధర్నా




**గోదావరిఖని , నవంబర్ 10(ప్రజా జ్యోతి) :** తమ గ్రామంలో శాంతిభద్రతలకు సింగరేణి ఉద్యోగి భంగం కలిగిస్తున్నాడని ఆరోపిస్తూ అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు.సోమవారం సింగరేణి ఆర్జీవన్ జిఎం కార్యాలయం ఎదుట అధిక సంఖ్యలో గ్రామస్తులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కుందనపల్లి గ్రామం అంతర్గాం మండలం ఎన్ టి పి సి ప్రభావిత గ్రామస్తులు 10 సంవత్సరాల నుంచి కుందనపల్లికి సంబంధించినయాష్ పౌండ్ (బూడిద చెరువు)లో ఆర్జీవన్ 2ఇంక్లైన్ మైనింగ్ సర్దార్ గా పనిచేస్తున్న పెంచాల తిరుపతి తన బినామీల ద్వారా టెండర్ లో పాల్గొని అప్పుడు ఉన్న అధికార పార్టీతో చేతులు కలిపి బూడిద తరలింపులో కుందనపల్లి గ్రామ ప్రజలపై రౌడీలతో బెదిరించి అక్రమ కేసులు పెట్టించారని,ఉద్యోగం చేయకుండా అధికారులను బెదిరించి బూడిదచెరువుకట్ట వద్దనే ఉంటూ అక్రమ బూడిదతరలిస్తున్నాడని విమర్శించారు.ఈ సంవత్సరం కూడా తన బినామీల ద్వారా టెండర్లు వేయించి మళ్లీబూడిద అక్రమ తరలింపు కు సిద్ధమయ్యాడని,తమను భయభ్రాంతులకు గురిచేసి గ్రామంలోని కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలతో చేతులు కలిపి సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని,గ్రామస్తులనుభయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడని వాపోయారు.గతంలో ఇతని పై గోదావరిఖని 1టౌన్,2టౌన్, ఎన్ టి పి సి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ కూడా ఉందని గుర్తు చేశారు.తిరుపతి చర్యలను ఆపకుంటే ప్రజాశాంతికి భంగం కలుగుతుందన్నారు. తిరుపతిని విధులనుండి తొలగించి చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నంగెనశేఖర్,జక్కులనారాయణ,వేంకలస్వామి,బుర్ర వెంకటస్వామి,పెంతల శ్రీనివాస్,సుంకరి రవి,నాగరాజు కుమార్,మౌనిక,రాజమ్మ,రామ,సుజాత,పోచమ్మ పాల్గొన్నారు.

# రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో డ్రగ్స్ పై అవగాహన



**చొప్పదండి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎస్సై ఎన్. నరేష్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కాన్షియస్నెస్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా పలు అంశములపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం పై వివరిస్తూ గంజాయి మత్తుపదార్థాల వినియోగంపై వాటి వల్ల జరిగే నష్టాలపై, సైబర్ క్రైమ్ నేరాలపై, బాల్య వివాహాలు ,పోక్సో చట్టం తదితర అంశములపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై వివరిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని వివరించారు. మంచి విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. బట్టీ చదువులు కాకుండా అవగాహనతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. అవకాశం ఉంటే పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం సందర్శించడానికి అవకాశం కల్పిస్తామని అన్నారు. కాన్షియస్నెస్ క్లబ్ ఇన్చార్జి సముద్రాల అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, సంగనభట్ల సురేందర్, మాధవరపు శారద, బండపల్లి మల్లికార్జున్, సుంకె ఉమాదేవి ,సిఆర్పి సురేందర్ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతే దేశ భవిత

## -బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం

## - బార్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో యువకుడికి సత్కారం



**వేములవాడ, నవంబర్ 10, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడంపై వేములవాడ బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుడిసె సదానందం ఆధ్వర్యంలో సోమవారం వంగపల్లి మనీ సాయి వర్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019–2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరఫున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరఫున అవార్డు తీసుకోవడం హర్షణీయం అని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, విద్యాసాగర్ రావు, జనార్ధన్, సుధాకర్ రెడ్డి, అనిల్ కుమార్, నర్సింగరావు, గంగరాజు, గొంటి శంకర్, నరాల శ్రీనివాస్, అంజయ్య, మహేందర్, మనోహర్, శ్రీనివాస్, రాజశేఖర్, పార్లపెల్లి అంజయ్య, అభిలాష్ పాల్గొన్నారు.

# కవి అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, నవంబర్ 10, (ప్రజాజ్యోతి):** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణంపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అందె శ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా పేరు గడించినదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# క్విజ్‌లో ప్రథమ స్థానం సాధించిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థి

**చొప్పదండి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ 10వ తరగతి విద్యార్థి చాతర్ల హర్షిత్ కుమార్ జిల్లాస్థాయి క్విజ్ కార్యక్రమంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యాడు. టీబిసాట్, తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. హర్షిత్ కుమార్ ను మండలవిద్యాధికారిపి. మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ ,కానుగంటి రాజమౌళి, గంగాధర్ ,వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి, ప్రార్థన ,అనిత, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.



రాష్ట్రస్థాయిలో కూడా హర్షిత్ మొదటి స్థానంలో నిలవాలని కోరారు.

# మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

**-ఆసుపత్రిని సందర్శించిన ఎంఈఓ హేమలత-అడ్డుకున్న విద్యార్థి సంఘాల నాయకులు**




**జమ్మికుంట, నవంబర్10( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ బాలికల ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన ఉపాధ్యాయులు వెంటనే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ప్రస్తుతం పిల్లలందరూ క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి మంతెన హేమలత హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. అనంతరం విద్యార్థులను ఎందుకు ఇలా జరిగింది అని ఆరా తీయడంతో కోడిగుడ్డు తిన్న తర్వాత కడుపునొప్పి వచ్చిందని ఆ తర్వాత వాంతులు విరోచనాలు అయ్యాయని విద్యార్థులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘ నాయకులు ఆసుపత్రికి చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో కాసేపు ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. అనంతరం ఎంఈఓ విద్యార్థి సంఘ నాయకులతో మాట్లాడుతూ బాధ్యులపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.విద్యార్థులకుఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# హైకోర్టు న్యాయమూర్తిగా లింగంపల్లి వాసి ప్రమాణస్వీకారం

**వేములవాడ, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** వేములవాడ రూరల్ మండలం లింగంపేట గ్రామానికి చెందిన లింగంపల్లి రవితేజ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశారు. బీఏ ఎల్ఎల్బి పట్టభద్రుడైన రవితేజ ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఆఫ్ లా నుండి విద్యనభ్యసించాడు. విద్యార్థి దశలోనే మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఆయన, అనేక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాడు.ఈ సందర్భంగా న్యాయవాది రవితేజ మాట్లాడుతూ న్యాయవాదిగా, సామాజిక న్యాయం, మానవ హక్కులు, పౌర స్వేచ్ఛల పరిరక్షణ కోసం తన సేవలనుఅంకితంచేయాలని తెలిపారు.రాజ్యాంగం భారత ప్రజల ప్రాణాధారం. దాని ఆత్మను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, రాజ్యాంగ స్ఫూర్తిని రక్షించేందుకు, ప్రజల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. యువత రాజ్యాంగ విలువలను అర్థం చేసుకుని సమాజంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛలను కాపాడే దిశగా కృషి చేయాలని సూచించారు. సహకరించిన తల్లిదండ్రులకి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కుమార్ కు, ప్రిన్సిపాల్ అపర్ణకు రవితేజ ధన్యవాదాలు తెలిపారు.




# తాటి చెట్టుపై నుండి పడ్డ గీత కార్మికుడిని ఆదుకోవాలి

**- గీత కార్మిక సంఘం నేత సంపునూరి మల్లేశం గౌడ్ విజ్ఞప్తి**

**వేములవాడ, నవంబర్ 10, (ప్రజాజ్యోతి):** తాటి చెట్టుపై నుండి ప్రమాద వశాత్తూకింద పడిగాయపడ్డగీ కార్మికుడుబైరగోనిదేవయ్యను ప్రభుత్వంఆదుకోవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేములవాడ మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బైరగోని దేవయ్య అను గీత కార్మికుడు తాటి చెట్టు కల్లు తీయుటకు ఎక్కి ప్రమాదవశాత్తు జారీ కిందపడి తీవ్ర గాయాలుకావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితుడు దేవయ్య వేములవాడ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, బాధిత గీత కార్మికుడికి ప్రభుత్వము నుండి ఎక్స్‌గ్రేషియాతో పాటు తాటి కార్పొరేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం తాత్కాలిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# గీర్వాణి పాఠశాలలో అందెశ్రీకి నివాళి

**చొప్పదండి, నవంబర్ 10(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ప్రముఖ కవి అందెశ్రీకి సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే సృష్టికర్త అందెశ్రీ అకాల మరణం బాధాకరమని అన్నారు. అందెశ్రీ ఎన్నో గొప్ప రచనలు చేశారని ,ఎన్నో అవార్డ్ లు అందుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి యోగా పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థిని

**కరీంనగర్ టౌన్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న మోనాలిక శని, ఆదివారాలలో రంగారెడ్డి జిల్లాలో, తెలంగాణ యోగ అసోసియేషన్ వారు నిర్వహించిన 12వ ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్-2025 లో పాల్గొంది. ఈ ఛాంపియన్షిప్ లో 94 మంది పాల్గొనగా, ఆరవ స్థానం కైవసం చేసుకుని జాతీయ స్థాయికి ఎంపికైంది.ఈ కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని మోనాలికను, యోగా కోచ్ మల్లిక ను తల్లిదండ్రులను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు.




# రాజీ మార్గమే రాజమార్గం

**ఎస్ఐ నరేష్ రెడ్డి**

**చొప్పదండి నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఈ నెల 15 శనివారం నాడు జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎస్సై ఎన్. నరేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎస్సై సోమవారం మాట్లాడుతూ రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం, ధనం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. రాజీ ద్వారా అందరికీ న్యాయం త్వరగా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన విభేదాలు, మోటార్ వాహన నిబంధనల ఉల్లంఘన, డ్రంకన్ డ్రైవ్, విద్యుత్ చౌర్యం, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ వంటి కేసులు రాజీపడదగినవని ఆయన వివరించారు.కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేయొద్దనీ,చిన్న చిన్న తగాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. లోక్ అదాలత్ ద్వారా పరస్పర రాజీ చేసుకుని సమస్యలకు పరిష్కారం చేసుకోవాలని ఎస్సై సూచించారు.





# కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**చొప్పదండి, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ హరి హర క్షేత్రంలో ఈ నెల 15న కార్తీకమాసం సందర్భంగా సామూహిక శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. ఉదయం 8 గంటల 45 నిమిషములకు శ్రీ గోవిందాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ భక్తాంజనేయ స్వామి వార్లకు పంచామృతలతో అభిషేకం జరుగుతుందని అన్నారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు శ్రీ రమా సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి సత్యనారాయణ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నివేశ స్థలాలకై ఆరెపల్లి గ్రామస్తుల నిరీక్షణ

- మిడ్ మానేరులో భూములు కోల్పోయిన గ్రామస్థులు
- కొంతమందికే స్థలాల కేటాయింపు.. మరికొంతమందికి జాప్యం
- అధికారులు, నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం
- 14 ఏళ్లైనా నిర్వాసితులకు జరగని న్యాయం
- వ్యవసాయ కూలీలుగా మారి దీనస్థితి

**వేములవాడ, నవంబర్ 10, (ప్రజాజ్యోతి):** వేములవాడ అర్బన్ మండలం అరేపల్లి గ్రామస్తులు మిడ్ మానేరు రిజర్వాయర్ లో 600 ఎకరాల వ్యవసాయ భూమి కోల్పోయి, ఇప్పటివరకు 14 ఏళ్ల గడిచినా తమకు నివేశన స్థలాలు దక్కలేదని వాపోతున్నారు. వ్యవసాయం చేసుకోవడానికి వ్యవసాయ భూమి లేదనీ, కూలికి పోతే తప్ప బ్రతుకుతెరువు కష్టంగా మారి దీన స్థితి దాపురించిందని అంటున్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 68,జులై 13, 2009 సంవత్సరం రోజున ఆరేపల్లి గ్రామాన్ని పూర్తి ముంపు గ్రామంగా ప్రకటించి, జూన్ 04, 2011 రోజున 219 మందికి ఒక్కొక్కరికి 242 చదరపు గజాల చొప్పున ఆరెపల్లి గ్రామస్తులకు సంకపల్లి గ్రామపంచాయతీ శివారులో పట్టాలు ఇవ్వగా, 2013 సంవత్సరంలో సంకపల్లి శివారులోని సర్వే నెంబర్ 396 లో 12 సంవత్సరాల నుండి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఉంటున్నట్లుగా ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ కూడా కొంతమందికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ అట్టి స్థలాన్ని మరొక ముంపు గ్రామమైన రుద్రవరం గ్రామస్తులకు నివేషణ స్థలం సరిపోక ఆరెపల్లి గ్రామస్తులకు కేటాయించిన పట్టాలను (నివేషణ స్థలాలను)రుద్రవరం గ్రామస్తులకు కేటాయించగా, ప్రస్తుతం రుద్రవరం గ్రామస్తులు ఇండ్ల నిర్మాణం చేసుకొని అట్టి నివేషణ స్థలాలలో వారు నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఆరేపల్లి గ్రామస్తులకు మరొక చోట ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతల్ఠానా గ్రామంలో ఇస్తామని చెప్పి, 219 మంది లబ్దిదారులలో కేవలం 72 మందికి మాత్రమే ఇంటి నివేషణ స్థలాలు కేటాయించి



నూతన పట్టాలు అందజేశారని, మిగిలిన 150 మందికి గత 14 సంవత్సరాలుగా నివేషణ స్థలాల పట్టాల కోసం ఆరేపల్లి గ్రామస్తులు ఉన్నామని తెలిపారు..స్థానిక తహశీల్దార్ కు, వేములవాడ ఆర్డీవోకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు, స్థానిక శాసనసభ్యునికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి, సమస్య నేటికీ పరిష్కారం కాలేని పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఏ ప్రభుత్వ అధికారి కూడా 14 సంవత్సరాల నుండి ఈ నివేషణ స్థలాల సమస్య పరిష్కారం చేయకుండా లబ్ధిదారులకు న్యాయం చేయడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి, ఆరెపల్లి గ్రామస్తులకు 150 మందికి ఇండ్ల స్థలాలు ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతల్ఠన గ్రామంలో కేటాయించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

**మంథని, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ లు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో మంథని మండలం కన్నాల, ఖానాపూర్, గోపాల్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, గుంజపడుగు, నాగారం, గద్దలపల్లి, బిట్టుపల్లి, చిన్న ఓదాల, విలోచవరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యాన్ని ఆర బెట్టుకోవడానికి మంథని ఏఎంసిలో రైతుల సౌకర్యార్థం రూ.28లక్షల వ్యయం తో 2 ప్యాడి డ్రై మిషన్స్ అందుబాటులోకి తీసుకువచ్చామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా యంత్రాగాన్ని ఆదేశి%శి%చారని, రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం అన్నారు. దేశంలో, రాష్ట్రంలో గొప్ప నాయకులలో మంత్రి శ్రీధర్ బాబు ఒకరని అన్నారు. శ్రీదర్ బాబు ఢిల్లిలో ఉన్నా, హైదారాబాద్ లో ఉన్నా మంథని ప్రాంత రైతులు, ప్రజల అవసరాలను తీర్చడంలో ముందున్నారని, ఏ గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆ గ్రామం లో జరుగుతుందని అన్నారు. వేర్వేరు గా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి- పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు ఊధరి శంకర్, మాజీ ఎంపిపి కొండ శంకర్,



కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, నాయకులు బూడిద శంకర్, బూడిద మల్లేష్, ఊధరి శంకర్, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, సేమంతుల ఓదెలు, దొరగొర్ల శ్రీనివాస్, ఆరెల్లి కిరణ్ గౌడ్, సాదుల శ్రీకాంత్, ఇందారపు అనిల్, సదయ్య, బొల్లి శంకర్ ఉదరి లచ్చన్న, అక్కపాక సది, ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, పొయిల రాజయ్య, బాస అశోక్, ముస్కుల రమేష్ రెడ్డి, గుడిసె గట్టయ్య, పుల్లె రవి, పెరటి పాపిరెడ్డి, పొయిల శేఖర్, గుడిసె రాజయ్య, మద్దెల చంటయ్య, కోరవేన రవి, రొడ్డ రాజేశ్వర్ రావు, రాగం శ్రీనివాస్, కోరవేన మధుకర్, సుంకరి మల్లికార్జున్, మోతుకు బాపు, సంతోష్, గేల్లు మల్లేష్, దాసరి రాములు, కొప్పుల రాజయ్య, లట్ట మహేష్, వైనాల కిరణ్, పుట్ట సుధాకర్, కనగంటి ఓదెలు,శంకరయ్య, పోగుల మహేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమలిలు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



నారాయణపూర్ గ్రామ శివారులో సీతారామాంజనేయ కమాన్ వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్మడానికి రాగా వారిని పోలీసులు పట్టుకొని గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట పోలీసులు తెలిపారు .గంజాయి అమ్ముతున్న మొదటి వ్యక్తి మామిండ్ల విశాఖ ,రెండో వ్యక్తి మరాఠి విక్కీ వీరు వెంకటాపురం గ్రామానికి చెందిన వారు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన కొన్న కఠిన చర్యలు తీసుకుంటామని 100 కు కాల్ చేస్తే స్పందిస్తామని తెలిపారు.

# విద్యార్థులకు డైరీలు అందజేసిన డైరెక్టర్



**ధర్మారం నవంబర్10(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సింగిల్ విండో పత్తిపాక డైరెక్టర్ మేన్నేని వెంకటేశ్వర్ రావు డైరీలను బహుకరించారు.వెంకటేశ్వర రావు తన సొంత డబ్బులు నాలుగు వేల రూపాయల విలువైన ఒక వంద డైరీలను సోమవారం ఉదయం విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు రోజు వారి హోమ్ వర్క్,పరీక్షల షెడ్యూల్, టైం టేబుల్,విద్యార్థి హాజరు స్థితి వంటి విషయాలు ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించిన డైరీలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న పేర్కొన్నారు.దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు చేయూత అందించటం సంతోషకరం అని అన్నారు.ఈ సందర్భంగా తమకు డైరీలను అందించిన వెంకటేశ్వర్ రావుకు విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతూ దాతను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత,అనుమల్ల శారద, సిరిపురం సునిల్,చెక్కపల్లి అరుణశ్రీ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఏలేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతూ నిప్పంటించుకుని ఆత్మహత్య



**తంగళ్ళపల్లి నవంబర్ 10:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన మచ్చ జలంధర్ (60), తండ్రి వెంకట్రాజ్యం, కులం పద్మశాలి, గత మూడు సంవత్సరాలుగా కీళ్ల నొప్పులు, నరాల బలహీనత, బీపీ సమస్యలతో తీవ్రంగా బాధపడుతూ వచ్చాడు. దీర్ఘకాలిక అనారోగ్యంతో విసిగి జీవితం మీద విరక్తి చెంది ఈరోజు మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటనపై మృతుని భార్య మచ్చ పద్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా, తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గంభీరావుపేట బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలి

- విద్యార్థుల ఆవేదనకు ఏబీవీపీ ధర్నా- తాసిల్దార్ హామీతో విరమణ



**గంభీరావుపేట నవంబర్10 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మానేరు వాగుపై వంతెన గంభీరావుపేట లింగన్నపేట (బ్రిడ్జి) నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని, తాత్కాలిక మట్టి రోడ్డు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపలి రాజు రావు, ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ గొండ్ల తిరుపతి మాట్లాడుతూ, మానేరు వాగుపై ఉన్న పాత వంతెన కూలిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో తాత్కాలిక మట్టి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇతర గ్రామాలు, మండలాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో సమయానికి కాలేజీకి చేరుకోలేకపోతున్నారని, ఇది వారి చదువుకు అడ్డంకిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తహసీల్దార్ మారుతి రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు ధర్నా స్థలానికి చేరుకుని పరిస్థితులను అంచనా వేశారు. తాత్కాలిక మట్టి రోడ్డు పనులు 2-3 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. , డిగ్రీ కాలేజీ విద్యార్థులు మాట్లాడుతూ "మాట ఇచ్చి మరచిపోతారు, ఇంతకు ముందు కూడా ఇలాంటి హామీలు ఇచ్చి తప్పించుకున్నారు" అంటూ ఆవేదనతో ప్రశ్నించారు. దీనిపై తహసీల్దార్ మారుతి రెడ్డి స్పందించి, "తప్పకుండా 4-5 రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని" మళ్లీ హామీ ఇచ్చారు. ఈ హామీతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ధాన్యం కొనుగోలు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), నవంబర్ 10:** నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2025 పంట కొనుగోలు సజావుగా జరిగేందుకు రైతులు తమ ధాన్యాన్ని 17 తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టుకుని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అన్నారు .కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన నాణ్యమైన ధాన్యానికి వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతులకు డబ్బులు జమ చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్నదాతకు అందుబాటులో సింగిల్ విండో సేవలు

**-సుల్తానాబాద్ ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**



**సుల్తానాబాద్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి కొదురుపాక నారాయణపూర్ గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు ఈ సందర్భంగా మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపెల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు సీఈవో రమేష్ ఏపీఎం. పన్నాల రాములు దేవర్నేని సాగర్ రావు భూషణ వేణి రాజా గౌడ్ మండల రమేష్ అన్నమనేని కొండలరావు మాధవరావు దేవేందర్ రావు వర్దినేని సాగర్ రావు ఎలిగేటి సదానందం మల్లికార్జున గౌడ్, మారేడు గుండ సది పురుషోత్తం రావు పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పలువురు పాల్గొన్నారు.

# పాడి బర్రెలు మృతి జీవనోపాధి కోల్పోయా



**ముస్తాబాద్: నవంబర్ 10(ప్రజా జ్యోతి):** సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన పాడి రైతు పెంట సత్తయ్యకు జీవనోపాధి కి ఆయనకు చెందిన రెండు పాడి బర్రెలు అనారోగ్యంతో మృతిచెందాయి. ఈ రెండు బర్రెల సుమారు విలువ రెండు లక్షలయాభై వేల రూపాయలు ఉంటుంది అని తెలిపారు, తన జీవనాధారం పాడి పరిశ్రమపై ఆధారపడి ఉన్న సత్తయ్య ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాడి రైతుకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని పాడి రైతు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి, నష్టం వివరాలను పరిశీలించి తగిన పరిహారం ప్రకటించాలని కోరారు.


# విద్యార్థులకు బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్ ల పంపిణీ




**తిమ్మాపూర్ నవంబర్ 10 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటగ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది సైకిళ్లను పంపిణీ చేసారు. మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను .రవాణా సౌకర్యాలు లేక పాఠశాల కు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు. ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసీ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్,వడ్ల దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి చెవుల కమ్మలు దొంగలించిన దుండగుడు

**- మద్దుట్ల గ్రామంలో ఘటన**



**మల్యాల, నవంబర్ 10,ప్రజా జ్యోతి:** ఒంటరిగా ఉన్న వృద్ధురాలి చెవుల కమ్మలను (పడగలు) దుండగుడు దొంగలించిన ఘటన మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దుట్ల గ్రామానికి చెందిన మినుగు లస్మవ్వ (80) కు ముగ్గురు కూతుర్లకు అందరికీ వివాహమైనది. తన భర్త కొన్ని సంవత్సరాల క్రితం చనిపోగా తాను తన ఇంటి వద్ద ఒంటరిగా ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తూ ఉంది. రోజువారి క్రమంలో ఆదివారం రాత్రి భోజనం చేసి పడుకోగా అర్ధరాత్రి సమయంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి ఆమె ఇంటిలోపలికి గోడ ఎక్కి వచ్చి ఆమెను కొట్టి తన యొక్క రెండు చెవులకు ఉన్న కమ్మలు దొంగలించినట్లు వాపోయింది. సమాచారం అందుకొని ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లస్మవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు


కొడిమ్యాల,నవంబర్ 10,(ప్రజాజ్యోతి):మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన అంతడుపుల సత్తయ్య అనే వ్యక్తి అదృశ్యం కాగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సత్తయ్య ఈ నెల 5న ఇంటి నుండి బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదని చుట్టుపక్కల ఇళ్లలో,బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని అతని భార్య నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఎల్ఓసి మంజూరుకు కృషి

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కోరుట్ల నవంబర్ 10 ప్రజాజ్యోతి:కోరుట్ల పట్టణానికి చెందిన నామతాబాద్ పుష్ప అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, లకు తెలియజేయగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిమ్స్ హాస్పటల్ లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల 75 వేల రూపాయల ఎల్ఓసిని వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన విలువ సునీల్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఇట్టి ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12149/CMRF-LOC/2025, Dated:10-11-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:10-11-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Nyamthabad Pushpa, S/O Rajeshwar, h.no.3-6-101, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,75,000/-(Rupees Two Lakh Seventy Five Thousand Only**) to undergo PPI DDDR.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Nyamthabad Pushpa,
S/O Rajeshwar,
h.no.3-6-101, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు

**-అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి.**

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల టౌన్, నవంబర్ 10,(ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణం ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జగిత్యాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వత్తుల నివాళులు అర్పించారు.అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అందెశ్రీ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయి.తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా,సమాజానికి మాయ మై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారు.అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారు.అందెశ్రీ కి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి అని అన్నారు.



# సాయి జీనియస్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్




**కోరుట్ల నవంబర్ 10 ప్రజాజ్యోతి:**
విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ సాయి జీనియస్ హై స్కూల్ లో సోమవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025) నిర్వహించారు. విద్యార్థులు సైన్స్, సోషల్, లాంగ్వేజ్ విభాగాల్లో సృజనాత్మక మోడళ్లను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ,ఆవిష్కరణ తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని చౌకి రమేష్ తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకుల ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# టీజిఎస్ ఆర్టీసీ శబరిమల యాత్ర బస్ సౌకర్యంను వినియోగించుకోవాలి

**- కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్**

**కోరుట్ల నవంబర్ 10 ప్రజాజ్యోతి:**
టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణ అయ్యప్ప గురుస్వామి టేకుల నరేష్ తన బృందంతో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు. కోరుట్ల డిపో మేనేజర్ గురుస్వామి ఆయన బృందమును గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు..వారు టీ.జీ.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో వారి సేవలు చాలా అద్భుతమని, డ్రైవర్లు కూడా చాలా మెరుగైన వారిని, మంచి నాణ్యమైన బస్సును అందిస్తారని తెలిపారు. శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖవంతంగా ఉందని, ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామని, అందుకే ఈ సంవత్సరం కూడా టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల యాత్రకు బుక్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ... టీజీఎస్ఆర్టిసి 30 మంది ప్రయాణికులు ఉంటే పుణ్యక్షేత్రాల సందర్శనకు, పెళ్లిళ్లకు, విహారయాత్రలకు బస్ లను వారి వద్దకే పంపిస్తామని, కావున అద్దెకు బస్ లను తీసుకోవాలని కోరారు. శబరిమల యాత్రలకు కూడా బస్ లను బుక్ చేసుకోవాలని మీకు సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తామని మరిన్ని వివరాలకై డిపో మేనేజర్ 9959225928, ఎస్టీఐ 7382848451, బస్ పాస్ ఇంచార్జి రమేష్ 9963961503, మెకానిక్ పండిట్ లక్ష్మీనారాయణ - 9440485576 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుల నరేష్ గురు స్వామి, చంద్రప్రకాష్ స్వామి, నవీన్ స్వామి, పూర్ణచందర్ స్వాములు, ఆఫీస్ సూపరెంట్ గంగారం, అకౌంట్స్ డిప్యూటీ సూపరెంట్ బాబు, ట్రాఫిక్ సూపరెంట్ లక్ష్మయ్య, సెక్యూరిటీ హెడ్ గార్డ్ సాగర్, బస్ పాస్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.



# ఘనంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల నవంబర్ 10 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణంలో సోమవారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, చిట్యాల సందీప్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు, వెంకటేశ్వర దేవాలయం డైరెక్టర్ కటుకం దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కొంతం నవీన్, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన హనుమాన్ చాలీసా పారాయణం

**జగిత్యాల టౌన్,నవంబర్ 10,(ప్రజాజ్యోతి :**
జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో, 24 గంటల హనుమాన్ చాలీసా పారాయణం ముగింపు సత్సంగ్, భజనలు, హనుమత్ సమేత నాగేంద్ర ప్రతిష్ఠ,మహోత్సవంలో భాగంగా సోమవారం రోజు చివరి రోజు సోమవారం, ఉదయం దేవతార్చన, దర్త న్యాసం, యంత్ర స్థాపన, ఆంజనేయ, నాగేంద్రుల మూర్తి ప్రతిష్ట, నేత్రమీలనం, ప్రాణ ప్రతిష్ట, పాయస్ప్రి త్త హెూమం, బలిహరణం,మహా పూర్ణాహుతి కలి షోడ్వా సనం, అవభృత స్నానం, విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద, మహా అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, అంజయ్య శర్మ, ప్రముఖ వాస్తు జ్యోతిష,పౌరాణిక, పండితులు, శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక, మంగళ శాసనాలతో వారి మనుమడు నంబి వాసుదేవాచార్య ప్రముఖ పౌరాణిక పండితులు సభా పతి, బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ శర్మ, అజయ్ శర్మ,భరత్ శర్మ, సృజన్ శర్మ సూరజ్ శర్మ, విష్ణుశర్మ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ఆలయ అధ్యక్షులు భోగగంగాధర్,భోగ రాజ కుమార్,భక్తులు మాతలు పాల్గొన్నారు.



# పంట కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బి. ఎస్. లత



**జగిత్యాల ప్రతినిధి,నవంబర్10,ప్రజాజ్యోతి...** 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, ఆర్. టి. ఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 12 లోపు (ఈ వెస్ట్) వేలం వేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్చార్జి) జి.శారద**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ -04:** నవంబర్ 12 లోపు (ఈ వేస్ట్) వేలం వేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్చార్జి) జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో బాగు చేయడానికి వీలు లేని (ఈ వేస్ట్) కంప్యూటర్స్ ( 405 మానిటర్ , 285 సి.పి.యూ 218 కీబోర్డ్ ,105 మౌసులు , 96 యూ.పి.ఎస్, 06 ప్రింటర్లు వేలం వేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి కలవారు తమ యొక్క దరఖాస్తు జిల్లా విద్యాశాఖాధికారి, కార్యాలయము, పెద్దపల్లి నందు నవంబర్ 12 లోగా సమర్పించాలని,

పూర్తి వివరాలకు 9939262737 నంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్చార్జి) జి.శారద ఆ ప్రకటనలో తెలిపారు.

# వ్యవసాయ సహకార సంఘాలు
# ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష-వరి కంటే అధిక లాభం పామ్ ఆయిల్ పంటతో సాధ్యం
- 8 నెలల లోపు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం-ఆయిల్ పామ్ మొక్క ఒకసారి నాటితే 30 ఏళ్ల ఆదాయం లభిస్తుంది
- అంతర్ పంటల సాగుతో మొదటి మూడు సంవత్సరాలు రైతుకు ఆదాయం
- ఆయిల్ ఫామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) ,నవంబర్-10:** ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్ లో ఆయిల్ పామ్ పంట వేయించాలని అన్నారు. యాసంగి సీజన్ లో 2000 ఎకరాలకు తగ్గకుండా ఆయిల్ పామ్ పంట విస్తరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్




**జగిత్యాల ప్రతినిది,నవంబర్10,ప్రజాజ్యోతి..** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికా రులను జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్ అదేశించారు. కలె క్టరేట్ ఆడిటో రియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి



**కోనరావుపేట: నవంబర్ 10(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధికి యువత కృషి చేయాలని సామాజిక నాయకుడు సింగం ప్రసాద్ కోరారు. సోమవారం కోనరావుపేట మండలం ధర్మరం గ్రామంలోని యువ తతో స్నేహపూర్వక సమావేశం నిర్వహించారు. సందర్భంగా యువతకు విద్య ఉపాధి అవకాశాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తు లక్ష్యాలను ఎంచు కొని వాటి సాధనకై నిరంతరం కృషి చేయాలనీ అన్నారు. ఉన్నత విద్యా అవకాశాలను పెంపొందించుకొని ఉద్యోగ వ్యాపార రంగంలో ముందుకు సాగాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని, స్థానిక సమస్యల పరిష్కారానికి యువత ముందుకు రావాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమై సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్ల పరుశురాములు, సుధాకర్, శ్రీనివాస్, యువకులు మహేష్, సురేష్,సాయిపాల్గొన్నారు.

# టిఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**కోనరావుపేట: నవంబర్.10(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం ధర్మారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాలిపెల్లి సంతోష్, మండల ప్రధాన కార్యదర్శిగా కాశెట్టి యుగేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా ఇప్పలపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలుగా కట్ట రాజమణి, కోశాధికారి తొర్తి శ్యామ్, కార్యదర్శులుగా దండేపల్లి రాజేందర్, వంగరి లక్ష్మీప్రసాద్, రేణుక, ప్రవళిక, బాల త్రిపుర సుందరి, మాధవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు మాట్లాడుతూ.... సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 10:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనాజా తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె. మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించాలి

**కొనరావుపేట: నవంబర్.10(ప్రజా జ్యోతి):** విద్యార్థుల మేద శక్తి పెంపొందించుకోవాలని మార్గదర్శి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ చిరంజీవి అన్నారు సోమవారం మండలంలోని కొలనూర్ గ్రామం లోని మార్గదర్శి విద్యా నీకేతన్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం తో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన లెర్నింగ్ మోడల్స్ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# ప్రజల సమస్యలను అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్నవంబర్ (ప్రజా జ్యోతి):** సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిడబ్ల్యూ ఓ రాజమణి, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల ప్రజలు నుండి వినతులు స్వీకరించారు.ప్రజల సమస్యలను కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించ గలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తు దారులకు లిఖిత పూర్వకంగా తెలుపుతూ సరైన సూచనలు అందించాలని తెలిపారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 165 దరఖాస్తులు స్వీకరించగా, అందులో భూ సమస్యలు 45, గృహ నిర్మాణ శాఖకు 15, కలెక్టరేట్ 15, జిడబ్ల్యూ ఎంసీ 8, పోలీసు శాఖ 6 ఇతర శాఖలకు సంబంధించినవి 76 దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల సందర్శనలో విద్య తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా పర్య వేక్షించాలన్నారు. అలాగే, పాఠశాలల్లో శుభ్రత, తాగునీటి సౌకర్యాలు మరియు హాస్టల్ వాతావరణం మెరుగుపర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత








**గంగాధర నవంబర్ 10(ప్రజాజ్యోతి):** గంగాధర మండలం రంగరావుపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని సోమవారం విజిలెన్స్ సివిల్ సప్లైస్ అధికారులు పట్టుకున్నారు.వివరాలలోకి వెళితే...రాంగరావుపల్లి గ్రామంలోని యాదవ కాలనీకి చెందిన సందవేని గట్టయ్య అనే వ్యక్తి తన ఇంటిని రమేష్ అనే వ్యక్తి కి అద్దెకు ఇవ్వగా రేషన్ బియ్యం నిల్వ చేసి ఉండడంతో అధికారులు దాడులు నిర్వహించి, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుమారు130 నుంచి 180 క్వింటాల మధ్య బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ దాడులలో విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి. ప్రశాంత్ రావు, డి. వరుణ్ ప్రసాద్, సివిల్ సప్లైస్ అధికారి డి.టి డి. ఉషా రాణి సిబ్బంది పాల్గొన్నారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -10:** 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గోన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

